

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 26, జూన్ 2025

6 పేజీలు




## మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా

# అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ

**ఆర్డీవో కార్యాలయం నుంచి ఎంఆర్ పల్లి సర్కిల్ వరకు**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం జిల్లా కలెక్టర్**

**మత్తు మానండి.. జీవితాన్ని గెలవండి జిల్లా కలెక్టర్**

**సమాజంలో నుంచి డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా మనం అందరం కృషి చేస్తాం ఎస్పీ హర్షవర్ధన రాజు**

**ఎంఆర్ పల్లి సర్కిల్ వద్ద మానవహారంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**



తిరుపతి, జూన్ 26 : డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమాల నిర్వహణ భాగంగా ఆర్డీవో కార్యాలయం నుంచి ఎమ్మార్ పల్లి సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీ లో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మున్సిపల్ కమిషనర్ మౌర్య, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్. రజిని, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సి ముని కృష్ణ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి గారు జూన్ 26వ తేదీన మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి నుంచి విముక్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారని, ఈరోజు పిల్లలందరిని ర్యాలీలో భాగస్వామ్యం చేశామని తెలిపారు. యువత ఈ మధ్యకాలంలో ఎక్కువమంది డ్రగ్స్ బారిన పడుతున్నారని అని అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ లేని సమాజ రహిత జిల్లాగా డ్రగ్స్ రహిత సమాజ ఆంధ్రప్రదేశ్ గా అవ్వాలనేది ముఖ్యమంత్రి గారి ఆలోచన అని తెలిపారు. మనలో చైతన్యం రావాలి ఎన్నో కుటుంబాలు డ్రగ్స్ బారిన పడి వాళ్ల కుటుంబమే కాకుండా ఇతరుల కుటుంబాలు కూడా డ్రగ్స్ బారిన పడుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యం కూడా క్షీణిస్తుందని కావున ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం రావాలని అన్నారు. డ్రగ్స్ బారిన పడి ఇతర నేరాలకు పాల్పడుతూ .. మహిళల మీద కూడా అనేక విధాలుగా నేరాలు పాల్పడుతున్నారని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా మనమందరము ఉద్యమంలా కృషి చేయాలని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా సమాచారాన్ని అందరికీ తెలిసేలా మనమందరము భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. డ్రగ్స్ యొక్క ప్రభావం సమాజం మీద ఏ విధంగా ఉంటుంది సమాజం నుంచి నిర్మూలించేలా ఏ విధంగా కృషి చేయాలనేది పాఠశాల, కళాశాలలో పోలీసు శాఖ, ఇతర శాఖల సమన్వయంతో ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారని తెలిపారు. మనమందరము భాగస్వామ్యం అయి దృఢ సంకల్పంతో డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ అందరి చేత డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరా చారి, అదనపు కమీషనర్ చరణ్ తేజ రెడ్డి, పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం అందించనున్న

# రూ.4/- సబ్సిడీని సద్వినియోగం అయ్యేలా రైతులకు అవగాహన కల్పించండి

**ప్రతి రోజూ ర్యాంపుల వద్ద మామిడి అమ్మకం పై ఎంఏఓ లు, ఎంహెచ్ఓ లు, తహశీల్దార్లు నివేదికలు సమర్పించండి:జిల్లా కలెక్టర్**



చిత్తూరు, జూన్ 26: తోతాపురి మామిడి రైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.4/- ల ఆర్థిక సహాయం ను రైతులకు అందేలా చూడాలని మండల అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లు, తహశీల్దార్లు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మామిడి అమ్మకం, ప్రభుత్వ సబ్సిడీ వివరాల పై గురువారం ఆర్ డి ఓ లు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం, పలమనేరు నియోజకవర్గాలలో గతంలో పండే దాదాపు 70 వేల మెట్రిక్ టన్నుల మామిడిని వ్యాపారవేత్తలు నేరుగా మామిడి తోటలకే వెళ్ళి కొనుగోలు చేసే వారని, ప్రస్తుతం ర్యాంప్ ల వద్ద కొనుగోలు తగ్గిందన్నారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాలలో మామిడి గుజ్జు పరిశ్రమలు లేవని, ఈ కారణంగా జిల్లాలోని ఇతర మామిడి గుజ్జు పరిశ్రమల వద్దకు రైతులు పోటెత్తుతున్నారన్నారు. మామిడి కాయల దిగుబడి పెరిగి డిమాండ్ తగ్గడంతో మార్కెట్ లో మామిడి కాయల ధర తగ్గిందన్నారు. ప్రస్తుత పరిస్థితి కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు అండగా మార్కెట్ ధరకు అదనంగా రూ.4 లను రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. మండలాలలో గల ర్యాంప్ లను మండల వ్యవసాయ, ఉద్యాన, సెరి కల్చర్ అసిస్టెంట్లు సందర్శించాలన్నారు. షిఫ్ట్ ల ప్రకారం పని చేయు సిబ్బంది ర్యాంప్ ల వద్ద రైతులు జరుపుతున్న అమ్మకం వివరాలను నిర్దేశించిన ప్రోఫార్మాలలో పూరించి కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. ఈ క్రాప్ తో సంబంధం లేకుండా సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. తోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం అందించనున్న రూ.4/- సబ్సిడీని సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే రూ.4 సబ్సిడీ పొందడానికి రైతులు మామిడి కాయలను కోసిన తరువాత గుజ్జు పరిశ్రమలకు, మండీలకు, ర్యాంపులకు తరలించిన యెడల గుజ్జు పరిశ్రమలు, మండీలు, ర్యాంపుల వద్ద నియమించిన అధికారులకు రైతు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ వివరాలను ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. రైతు స్వయంగా మామిడి తోట నుండి నేరుగా తమ పంటను వేరే రాష్ట్రాలకు సరఫరా చేసినా కూడా వివరాలను రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమాచారం ను విలేజ్ అగ్రికల్చర్, హార్టి కల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లు రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు ఈగల్ ప్రత్యేక విభాగం ఏర్పాటుపై హర్షం

**కొట్టే హేమంత్ రాయల్**




తిరుపతి, జూన్ 26 మనం న్యూస్ : మాదకద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ పేరిట ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడంపై తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఈరోజు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో కొందరు డ్రగ్ విక్రియదారులు ప్రభుత్వంలోని పెద్దలతో కుమ్మక్కై రాష్ట్రవ్యాప్తంగా యువతకు గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను అలవాటు చేయడమే పనిగా పెట్టుకున్నారని హేమంత్ రాయల్ ఆరోపించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే గంజాయి, మద్యం, డ్రగ్స్, క్యాసినో, జూదానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.అంతేకాకుండా, 2022 డిసెంబర్ 15వ తేదీన తిరుపతిని గంజాయి రహిత నగరంగా మార్చేందుకు "ఓ యువతా, ఓ విద్యార్థీ, గంజాయి డ్రగ్స్ వద్దు, భవిష్యత్తు ముద్దు" అనే కార్యక్రమాన్ని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీగా నిర్వహిస్తే, రోడ్డును అడ్డగించారని సెక్షన్ 341 కింద టీఎన్ఎస్ఎఫ్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయించారని ఆయన గుర్తు చేశారు. డ్రగ్స్ వాడొద్దంటూ చేసిన కార్యక్రమాలపై ప్రపంచంలో ఎక్కడైనా కేసు నమోదు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని హేమంత్ రాయల్ ఎద్దేవా చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిత్తశుద్ధితో పనిచేస్తోందని, అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఈగల్ టీమ్‌ను ప్రత్యేక విభాగంగా ఏర్పాటు చేయడమేనని ఆయన కొనియాడారు. ఈ చర్య ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ,పవన్ కళ్యాణ్ గారు తమ చిత్తశుద్ధిని చాటుకున్నారని కొట్టే హేమంత్ రాయల్ ప్రశంసించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ బృందం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పూర్తిగా మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తాను

**గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నాయకులు గంజాయితో వ్యాపారం చేశారని, కళాశాలల ముందు గంజాయి దుకాణాలు నడిపిన విషయం గుర్తు చేశారు...**

**కళాశాల ముందు గంజాయి అమ్ముతున్న దుకాణాన్ని ప్రభుత్వం వచ్చిన వెంటనే నేలమట్టం చేసినట్లు తెలిపారు...**

**పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు కనిపిస్తే తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.**

**పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు: ఎమ్మెల్యే పులివర్తి నాని**







చంద్రగిరి, జూన్ 26 మనం న్యూస్ :గ్రామీణ యువత మాదక ద్రవ్యాల భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవంలో భాగంగా చంద్రగిరి బాలుర కళాశాల నుండి ర్యాలీగా టవర్ క్లాక్ వరకు మానవహారంలో స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్య వ్యతిరేక సమాజ నిర్మాణం రూపకల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. గ్రామీణ యువత మాదక ద్రవ్యాల భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యసనంగా మారి పలు రకాల నేరాలకు దారితీస్తున్నందున యువత వాటి వినియోగానికి దూరంగా ఉండటం శ్రేయస్కరమని తెలిపారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలను వినియోగించే వారు అనారోగ్యం పాలై జీవితాలను నాశనం చేసుకుంటే, వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నందున యువత భాధ్యత గల నడవడిక, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని, నవ సమాజం

5లో




## విత్తనాల గింజల తో పూరి జగన్నాథ్ దైవ చిత్రాన్ని అద్భుతంగా చిత్రీకరణ పూరి ఆర్ట్స్

కుప్పం జూన్26 మనం న్యూస్: ప్రపంచం లోనే పెద్ద రథోత్సవం పూరి జగన్నాథ్ రథోత్సవం సందర్భంగా కుప్పం కి చెందిన చిత్ర కళాకారుడు పురుషోత్తం పూరి ఆర్ట్స్ పూరి జగన్నాథ్ దైవ చిత్రాన్ని వినూత్నం గా విత్తనాల గింజల తో అద్భుతంగాచిత్రీకరించారు ,గింజలతో జగన్నాథున్ని చిత్రాన్ని కళ్లకు కట్టినట్లు వేశారు అని పురుషోత్తం నిపలువురుఅభినందిస్తూ ,వీడియో ని షేర్ లు చేస్తున్నారు ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియా లొ వైరల్ గా మారింది.




## వర్షాల పట్ల.అప్రమత్తంగా ఉండండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 15వ వార్డు లోని పద్మావతి పార్క్ , పరిసర ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి రోజూ చెత్త బండి వస్తోందా, త్రాగునీరు సకాలంలో వస్తున్నాయా అనే విషయాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా మురుగునీటి కాలువల్లో చెత్తను తొలగించాలని అన్నారు. దోమలు ప్రబలకుండా మందులు పిచికారీ చేయించాలని అన్నారు. పద్మావతి పార్కులోనీ వాకింగ్ ట్రాక్ లో గుంతలను సరి చేసి, శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్నా క్యాంటీన్ ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి బాలాజి , డి.ఈ.లు మహేష్, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.



## హార్సిలి హిల్స్ పై అంతర్జాతీయ యోగా కేంద్రం యోగా గురు రాందేవ్ బాబా

మదనపల్లె, జూన్ 26,మనం న్యూస్: హార్సిలీ హిల్స్ లో అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని యోగా గురు రాందేవ్ బాబ తెలిపారు. అన్నమయ్య జిల్లా, బి కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ కు యోగా గురు రాందేవ్ బాబా గురువారం వచ్చారు. కొండపైన అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు కోసం అధికారుల తో కలసి స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ.. ముందుచూపుతో ముందుచూపుతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్యాత్మికంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఎంతో చరిత్రి కలిగిన కొండపై ప్రభుత్వ సహకారంతో తాము అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు రామ్ దేవ్ బాబా తెలిపారు.





ఇస్లాం కాలమానం ప్రకారం మొహర్రం మహమ్మదీయులకు మొదటి నెల, నూతన సంవత్సరం... నేడు మొహర్రం నెలవంక దర్శనం కావడం తో ముస్లిం సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు... ఈ నూతన సంవత్సరం విశ్వ మానవాళి జీవితాలలో సుఖసంతోషాలను, శాంతిని, ప్రగతి ని తీసుకు రావాలని అల్లాహ్ ను ప్రార్థిస్తూ .... మునిగోటి శర్మ.... పఠాన్ మహమ్మద్ ఖాన్... ఇస్లాం కాలమానం ప్రకారం మొహర్రం మహమ్మదీయులకు మొదటి నెల, నూతన సంవత్సరం... మొహర్రం నెలవంక దర్శనం కావడం తో ముస్లిం సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు... ఈ నూతన సంవత్సరం విశ్వ మానవాళి జీవితాలలో సుఖసంతోషాలను, శాంతిని, ప్రగతి ని తీసుకు రావాలని అల్లాహ్ ను ప్రార్థిస్తూ

## సంబంధంలేని వారు ప్రెస్,పోలీస్ స్టిక్కర్లు వినియోగిస్తే కఠిన చర్యలు..



వెదురుకుప్పం మనం న్యూస్ జూన్ 26:అనధికారికంగా సైరన్లు వినియోగించే వారిపై చట్టప్రకారం చర్యలు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు నగిరి డిఎస్పీ మహ్మద్ అజీజ్, సూచనల మేరకు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప, పర్యవేక్షణ లో కొందరు జర్నలిస్టులు,పోలీసులు కాకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చింది అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. 'ప్రెస్,పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకం. సంబంధిత గుర్తింపు కార్డులు లేకుండా తిరిగే వారి వాహనాలను స్పెషల్ డ్రైవ్ చేపట్టి తనిఖీ చేయడం జరుగుతుంది.నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. అలాగే, కొందరు అనధికారికంగా వాహనాలకు సైరన్లు బిగించి ధ్వని కాలుష్యానికి, తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు వస్తున్న పిర్యాదులు పై చర్యలు తీసుకుంటాం వెదురుకుప్పం మండలం సబ్ ఇన్స్పెక్టర్.వెంకటసుబ్బయ్య తెలియజేశారు.

## చంద్రగిరి ఏరియా ప్రాంతీయ ఆసుపత్రికి సందర్శించిన...!

### ఆరోగ్యం జాయింట్ కమిషనర్ డాక్టర్ బీ.సీ .కె. నాయక్



చంద్రగిరి జూన్ 26 మనం న్యూస్ : చంద్రగిరి ప్రాంతీయ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర డైరెక్టర్ సెక్రటరీ ఆరోగ్య జాయిన్ కమిషనర్ డాక్టర్ బి.సి.కె నాయక్ గురువారం సందర్శించారు. ఇందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ అరుణ మరియు డిసిహెచ్ఎస్ ఆనందమూర్తి ఆసుపత్రి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో జాయింట్ కమిషనర్ ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రోగుల దగ్గర ఆస్పటల్ సదుపాయాల గురించి ఆరాదీశారు. ఆసుపత్రిని సందర్శించిన తరువాత జాయింట్ కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య అధికారులు ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు వివరించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ ఆసుపత్రికి ఒక చిన్న పిల్లల వైద్యులు అవసరం ఉందని జాయింట్ కమిషనర్ బి సి కె నాయక్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## యువతకు టీ షర్టు అందించిన తగ్గువారి పల్లి ఉప సర్పంచ్ లోకనాథ నాయుడు



బంగారుపాళ్యం జూన్ 26.మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం తగ్గువారి పల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలినీ నందు గంగమ్మ జాతరకు గురువారం యువతకు 71 టీ షర్టులను తగ్గ వారి పల్లి ఉప సర్పంచ్ లోకనాథ నాయుడు అందించారు. ఇందిరమ్మ కాలనీవాసులు గంగమ్మ జాతరకు తగవారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఆయనకు సెలవాలు కప్పి స్థానిక ప్రజలు ఘనంగా సత్కరించారు. ముఖ్యమైన కార్యక్రమాల్లో యువత మరింత చురుగ్గా పాల్గొనాలని గంగమ్మ జాతర సందర్భంగా వారికి టీ షర్టులను అందించినట్లు లోకనాథ నాయుడు తెలిపారు. కార్యక్రమంలో చంద్ర, శంకర, 14వ వార్డ్ మెంబర్స్ షబ్బీర్, రెడ్డి, మండల టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరీ మహేష్, విజయ్, యువత కిరణ్, గోపి, సుధా, విజయ్, సూరి, శివ, బాబు,శంకర్, సాయి నగర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## జే ఈ ఈ , నీట్ టాపర్లను అభినందించిన కలెక్టర్

### జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులు



తిరుపతి జూన్ 26 మనం న్యూస్: జే ఈ ఈ మరియు నీట్ లో జాతీయ స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఐ ఎ ఎస్ అభినందించారు . గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నారాయణ కళాశాల డీజీఎం కొండలరావు ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి తిరుపతి జిల్లా నుంచి జాతీయస్థాయిలో జేఈఈ మరియు నీట్ లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన నారాయణ కళాశాల విద్యార్థులు భానుచందర్ రెడ్డి (51), మణిదీప్ రెడ్డి (406),శశాంక్ రెడ్డి (618), యశ్విత (906), నిఖిత (1056 ), అలాగే నీట్ టాపర్లు జ్ఞానీష (934) మోనిక , కీర్తి , విశ్వక్ అగర్వాల్ లను జిల్లా కలెక్టర్ అభినందించి భవిష్యత్తులో జిల్లాకు మరియు రాష్ట్రానికి వారి సేవలను అందించాలని ఆకాంక్షించారని తెలిపారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు డీన్ లు,ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## విష పాయిజన్ తీసుకొని మహిళ మృతి.



బంగారుపాళ్యం జూన్ 26. మనం న్యూస్: బంగారుపాలెం మండలం నలగాంపల్లి గ్రామానికి సమీపంలో శ్యామల యొక్క మామిడి తోపులో కాపలా ఉండి 22.వ తేదీ ఇ. పల్లవి వయస్సు 23 సంవత్సరములు, (భర్త) సుధాకర్, భర్త మద్యం సేవించినాడని ఆ విషయంగా పల్లవి భర్తని అడగడంతో ఇరువురు గలాటా పడినట్లు మొదటగా భర్త సుధాకర్ పాయిజన్ తీసుకున్నాడని, పల్లవి ఆ విషయంగా భయపడి పల్లవి కూడా గుర్తు తెలియని విష పాయిజన్ తాగినది. పల్లవి సొంత గ్రామం జగమర్ల,పలమనేరు మండలం. ఈమెకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. పల్లవి ప్రభాకర్ ఇరువురు విష పాయిజన్ తీసుకోవడంతో వీరిని బంగారు పాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చినారు. మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినారు. అక్కడ భర్త ఎం. సుధాకర్ అతనికి ఎటువంటి ప్రమాదం లేకుండా కోలు కున్నాడు.పల్లవి కోలుకోలేక గురువారం ఉదయం 5.50 నిమిషముల కు చనిపోయినది.ఈ కేసును బంగారు పాల్యం ఏఎస్ఐ పి.రామచంద్రారెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## అనధికారికంగా పోలీస్, ప్రెస్ స్టిక్కర్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు

శ్రీకాళహస్తి జూన్ 26, మనం న్యూస్, అనధికారికంగా పోలీస్, ప్రెస్ స్టిక్కర్లను వాహనాలపై వేసుకుంటే చర్యలు తప్పవని శ్రీకాళహస్తి ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ గోవింద్ అన్నారు. గురువారం ఒకటవ పట్టణ సీఐ గోపి ఆదేశాల మేరకు పట్టణంలోని పలుచోట్ల పోలీస్, ప్రెస్, ష్టిక్కర్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు చేసి వారి చేత స్టిక్కర్లను తొలగి%శీ%చారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీస్, ప్రెస్ విధులకు సంబంధం లేని వారు ఇలా స్టిక్కర్లు వేసుకుంటే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ వెంకటేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత రమేష్ జన్మదిన వేడుకలు.

### తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి



తిరుచానూరు, జూన్ 26 (మనం న్యూస్) తిరుచానూరు టిడిపి యువనేత దామినేడు వార్డు మెంబర్ రమేష్ పుట్టినరోజును ఆయన అభిమానులు కేకులు కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. దామినేడు ఇంద్రమ్మ గృహాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని పొందుతున్న టిడిపి యువనేత రమేష్ కి తిరుచానూరు పంచాయతీ ప్రజలు, దామినేడు ఇందిరమ్మ గృహాల ప్రజలు పుట్టినరోజు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, చిత్తూరు జిల్లా సిఆర్. రాజన్, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు రమేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రమేష్ ఎన్నో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని స్వామి, అమ్మ వారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. రమేష్ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని, టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని భావించే వ్యక్తులలో తాను ఒకరిని అని టిడిపి నాయకులతో కలిసి అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పూర్తిగా మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తాను

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించాలంటే యువత చేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే తెలిపారు.. మాదకద్రవ్యాల నిర్మూలనకు పూర్తిగా సహాయ సహకారాలు అధికారులకు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

యువత ముందు తరానికి బాసటగా నిలవాలని, అలాంటి యువత మత్తుకు బానిసై నిర్వీర్యం అయితే, మన దేశం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. కావున ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే యువతను ఉద్దేశించి అన్నారు. మన దేశానికి యువత వెన్నెముక అని అన్నారు. అలాంటి యువత నేడు మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా యువత మేల్కొని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ సేవించడం చేత ఇటు కుటుంబాన్ని అలాగే సమాజాన్ని ఇబ్బంది పెట్టడమే కాక తమ జీవితాలను నాశనం చేసుకొని జైలు పాలవల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. మరీ ముఖ్యంగా యువత తల్లి తండ్రులు తమ బిడ్డలపై కళాశాల యాజమాన్యాలు తమ విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక నిఘా ఉంచి తమ పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వెయ్యాలని కోరారు. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేసినా, సేవించినా తమ దృష్టికి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా అతను బాగుపడటమే కాక అతని చుట్టూ ఉన్న వారు కూడా సక్రమమైన మార్గంలో నడవడానికి దోహదపడుతుంది. సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్కరి వల్ల ఈ మహమ్మారిని అంతం చేయలేము అందరి సహకారం ఉంటేనే సాధ్యమౌతుంది. ఈ మహమ్మారిని వారి జీవితం నుంచి ప్రారదోలడానికి అధికారులు సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా వరకు మాదకద్రవ్యాల నిర్మూలణ జరిగిందని పేర్కొన్నారు. పలుచోట్ల గంజాయి ఆనవాళ్లు అధికారులు నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఎక్కడైనా గంజాయి విక్రయదారులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

## దివ్యాంగులు పారా క్రీడల్లో పాల్గొని భవిష్యత్తు నిర్మించుకోవాలి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

### పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి



రాయచోటి, జూన్ 26 మనం న్యూస్ పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని చేరుకున్న సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు స్టేట్ గెస్ట్ హౌస్ లో గోడ పత్రికను ఆవిష్కరించారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులు పారా క్రీడల్లో పాల్గొనాలని ప్రభుత్వం వారి వెన్నంటి నిలుస్తుందని హామీ ఇచ్చారు జి.ఓ. నెం.4 ద్వారా 3% ఉద్యోగాల్లో ప్రత్యక్ష అవకాశం మెడల్స్ సాధించిన వారికి నగదు బహుమతులు విశాఖలో 22 ఎకరాల్లో స్టేడియం నిర్మాణం వంటి అనేక పథకాల వివరాలు వెల్లడించారు పారా స్పోర్ట్స్ రాష్ట్ర కార్యదర్శి రామస్వామి జిల్లా అధ్యక్షుడు దాది శీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుపై ఆర్టీసీ కార్గో సిబ్బంది దాడి



రాయచోటి, జూన్ 26,మనం న్యూస్ రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ లో గల పార్సెల్ సర్వీస్ కార్యాలయంలో మామిడి పండ్లు పార్సెల్ పంపేందుకు వచ్చిన బాబు రెడ్డి అనే రైతుపై ఆర్టీసీ కార్గో సిబ్బంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన గురువారం జరిగింది.బాధితుడు కథనం మేరకు రాయచోటి పట్టణంలో కొత్తపేట ప్రాంతంలో నివాసం ఉంటున్న బాబు రెడ్డి అనే వ్యక్తి రెండు చిన్న చిన్న బాక్సుల్లో మామిడికాయలు పండ్లు పార్సల్ చేసి ఆర్టీసీ బస్టాండ్లోని కార్గో కు వెళ్ళాడు.అక్కడ కొంతమంది చిన్న బాక్సులు రెండు విడివిడిగా ఎందుకు పార్సల్ చేయడం ఒకే బాక్స్ గా రెండు అంట గట్టి పంపించమని చెప్పడంతో రెండు బాక్సులను కలిపి ఒకే బాక్స్ గా కట్టి పార్సల్ పంపమని కార్గో సిబ్బందిని అడిగాడు.అయితే అక్కడ పార్సెల్ సర్వీస్ లో పనిచేస్తున్న అంజి నాయక్,సాయి అనే యువకులు ఆ మామిడి పండ్లు రెండు పార్సెల్ ఒకటిగా పంపించడం కుదరదు అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడడమే కాకుండా పార్సెల్ పంపేందుకు వచ్చిన రైతు పైకి దాడికి దిగారు.ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగి ఘర్షణకు దారితీసింది.దీంతో పార్సెల్ సర్వీస్ లో పనిచేసే అంజి నాయక్ సాయి అనే ఒకళ్ళు ఇద్దరు కలిసి పార్సిల్సు తోకమేసుకునే వేయింగ్ మిషన్ తో బాబు రెడ్డి తలపై బలంగా కొట్టడంతో పాటు తీవ్రంగా గాయపరిచి కింద పడవేసి దాడి చేశారు.ఈ దాడిలో బాబు రెడ్డి తీవ్రంగా గాయపడమే కాకుండా అతని జేబులో ఉన్న 50 వేలు నగదు కూడా గల్లంతయిందని బాధితుడు తెలిపారు.వెంటనే పార్సెల్ సర్వీస్ సిబ్బంది చేతిలో తీవ్రంగా గాయపడిన బాబు రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా వారు మీరు ఆసుపత్రికి వెళ్ళండి మావారు అక్కడికే వచ్చి కంప్లైంట్ తీసుకుంటారని చెప్పడంతో ఆయన ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని చికిత్సలు పొందుతున్నాడు. పార్సల్ సర్వీస్కు వివిధ రకాల ప్రజలు తమ వస్తువులను ఇతర ప్రాంతాలకు పంపేందుకు వస్తుంటారని వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాల్సిన సిబ్బంది ఇలా దాడులకు పాల్పడడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.మామిడి పండ్లు పార్సల్ పంపేందుకు వెళ్లిన రైతు బాబురెడ్డిపై దాడి చేసిన ఆర్టీసీ కార్గో సిబ్బందిని కఠినంగా శిక్షించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లేక నేరేడు మార్కెటా.



చౌడేపల్లి జూన్ 26 మనం న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం మార్కెట్ ను తలపిస్తుంది ఇక్కడ ఒక ప్రక్క ప్రైవేటు వాహనాలు పార్కింగ్ ఎక్కువ గా ఉండగా దానికి తోడు నేరేడు పళ్ళు మార్కెట్ నడుపుతున్నారు దీంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఆసుపత్రిలో నేరేడు పండ్ల మార్కెట్ను నిషేధించాలని వారు కోరుతున్నారు

## వైష్ణవి దేవి ఆలయంలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు



చౌడేపల్లి జూన్ 26 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో ఉన్న స్వయంభు వైష్ణవి దేవి మాత ఆలయంలో గురువారం వారాహిదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ నిర్మాణకర్త వినోద్ కుమార్ రెడ్డి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు వారాహి నవరాత్రులు సందర్భంగా ప్రతిరోజు పలు కార్యక్రమాలు జరుగుతాయని భక్తుల పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు

## ఐదుగురు పేకాట రాయుళ్లపై కేసు నమోదు



చౌడేపల్లి జూన్ 26 మనం న్యూస్: ఐదుగురు పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు... మండలంలోని పెద్ద కొండా మరి చెరువులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది వెంటనే సిబ్బందితో వెళ్లి దాడి చేయగా మండలానికి చెందిన ఐదుగురు ని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ 5100లు పేకాటకట్ట స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## శ్రీ సాయి విద్యాసంస్థల అధినేతను వరించిన ప్రతిష్టాత్మక సీఎస్ఐ పురస్కారం



రాయచోటి జూన్26 మనం న్యూస్: శ్రీ సాయి విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కే.పీ.వి సుబ్బయ్య గారు 2024-25 సంవత్సరానికి ప్రతిష్టాత్మక "ఇన్స్టిట్యూట్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ అవార్డు" కి ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల జూనియర్ కాలేజ్ మరియు ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత సేవల కోసం ఈ గుర్తింపు లభించిందని తెలిపారుఇక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు దేశ విదేశాలలో ప్రభుత్వ ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ వ్యాపార రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో ఉన్నారని వెల్లడించారు సాంకేతిక విద్యా రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించిన కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా %-% హైదరాబాద్ చాప్టర్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్టు తెలిపారు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ విభాగాధిపతులు అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులు శ్రీ కే.పీ.వి సుబ్బయ్య గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## వడ్డిపల్లెలో ఈశ్వరయ్య ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న శ్రీమతి హరితమ్మ

### హరితమ్మకు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు,నాయకులు

చిన్నమండెం, జూన్ 26 మనం న్యూస్: మండలంలోని చిన్నారసు పల్లె గ్రామానికి చెందిన వడ్డేపల్లి ఈశ్వరయ్య ఇచ్చిన తేనేటి విందులో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి మండిపల్లి హరితమ్మ హర్షాతిరేకంగా పాల్గొన్నారు విందు అనంతరం గ్రామస్తులతో మమేకమై ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలుకుతూ సాదరంగా స్పందించారు ఆమెకు గ్రామ పెద్దలు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

## అన్నదానం మహాదానం - నిత్యం చేస్తే పుణ్యఫలం

### శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు - నరసింహ




తిరుపతి జూన్ 26 మనం న్యూస్ : తిరుపతి నగరంలో ప్రతిరోజు పలు ప్రాంతాలలో రుయా ఆసుపత్రి , ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఏదో ఒక చోట ప్రతిరోజు సుమారు 200 మంది నుంచి 600 మందికి పైగా పేదలకు నిత్యం అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని అన్నదానం నిత్యం చేస్తే పుణ్యం కలుగుతుందని అందుకు సహకరించిన వారికి ఆ పుణ్యం దక్కుతుందని శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ నరసింహ అన్నారు. గురువారం స్థానిక ( మెటర్నటి) ప్రసూతి ఆసుపత్రి వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం లో భాగంగా శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో పలు చోట్లలో పేదలకు అన్నదానం చేస్తున్నామని మీ కుటుంబ సభ్యులు అలాగే మీ బంధుమిత్రుల శుభకార్యాలను పుట్టినరోజులు అలాగే పెళ్లిరోజులు అలాగే మన పెద్దల జ్ఞాపకార్థంగా కొంతమంది పేదలకు దానం చేస్తే పుణ్యం కలుగుతుందని, అలాగే మీ కుటుంబంలో మీ స్నేహితులు బంధువులు జరుపుకుంటున్న శుభకార్యాలలో భోజనాలను వృధా చేయవద్దని మిగిలిన భోజనాలను ముందుగానే మాకు తెలియజేయండి మహారాణి పాడవకుండా అవసరమైన వారికి మేము అందజేస్తామని అందుకు ఈ నెంబర్లకు 7989424479, మరియు 9652060895ఫోన్ చేసి తెలపగలరు అని తెలిపారు..

# వైసీపీ ప్రభుత్వం రాష్టాని డ్రగ్స్ ఆంధ్ర ప్రదేశ్ గా మార్చేసింది: ఎమ్మెల్యే పులివర్తి నాని

**డ్రగ్స్ రహిత చంద్రగిరిగా తీర్చిదిద్దుతా....**

**మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తాను : చంద్రగిరి ఎమ్మెల్యే**

**చంద్రగిరిలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ**







చంద్రగిరి: గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం డ్రగ్స్ ఆంధ్ర ప్రదేశ్ గా తయారైందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. గురువారం చంద్రగిరిలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరై పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత మాదక ద్రవ్యాల భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దు పిలుపునిచ్చారు. మాదకద్రవ్య వ్యతిరేక సమాజ నిర్మాణం రూపకల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. మాదకద్రవ్యాల వినియోగం వ్యసనంగా మారి పలు రకాల నేరాలకు దారితీస్తున్నందున యువత వాటి వినియోగానికి దూరంగా ఉండటం శ్రేయస్కరమని తెలిపారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలను వినియోగించే వారు అనారోగ్యం పాలై జీవితాలను నాశనం చేసుకుంటే, వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నందున యువత భాధ్యత గల నడవడిక, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. నవ సమాజం సృష్టించాలంటే యువత చేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే తెలిపారు.. మాదకద్రవ్యాల నిర్మూలనకు పూర్తిగా సహాయ సహకారాలు అధికారులకు అందిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

యువత భవిష్యత్తు తరానికి బాసటగా నిలవాలని, అలాంటి యువత మత్తుకు బానిసై నిర్వీర్యం అయితే, మన దేశం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా యువత మేల్కొని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ సేవించడం చేత ఇటు కుటుంబాన్ని అలాగే సమాజాన్ని ఇబ్బంది పెట్టడమే కాక తమ జీవితాలను నాశనం చేసుకొని జైలు పాలవల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. మరీ ముఖ్యంగా యువత తల్లి తండ్రులు తమ బిడ్డలపై కళాశాల యాజమాన్యాలు తమ విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక నిఘా ఉంచి తమ పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వెయ్యాలని కోరారు. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేసినా, సేవించినా తమ దృష్టికి పోలీసుల దృష్టికి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడానికి అందరూ సహకారం అందిస్తేనే తప్ప సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ టి అమర్నాథ్ రెడ్డి, ఎస్సై అనిత, మండల స్థాయి అధికారులు, కూటమిపార్టీల నాయకులు,

విద్యార్థిని విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్తు ను వదిలిద్దాం డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం.

**సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి**



కలికిరి జూన్ 26 మనం న్యూస్ :మత్తు ను వదిలిద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాల్ని సర్వనాశనం చేస్తుందని మాదకద్రవ్యాలు లేని సమాజమే మన అందరి లక్ష్యమని కలికిరి సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక శ్రీనివాస కళాశాల లో గురువారం మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకి అవగాహన కల్పించారు. అనంతరం మండల శాఖ అధికారులు, వైద్యులు, విద్యార్థులు,, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పట్టణమంతా ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు చేత బట్టి నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో డ్రగ్స్ మహమ్మారి చాలా ప్రమాదకరమని అన్నారు. కొకైన్, చరస్, హెరాయిన్, మారిజువానా లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి చదువులు మానుకొని నిర్భాగ్యు లవుతూ తమ కుటుంబ సభ్యుల్ని నిరాశ పరుస్తూ, అనారోగ్య పాలవుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాలు నల్ల బజారుల్లో సంకేత నామాలతో చలామణి అవుతున్నాయని, పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్ అండ్ సైకో ట్రోపిక్ సబ్ స్టాన్సెస్ యాక్ట్ 1985 %చీణూూ% చట్టాన్ని చేసిందని ఈ మత్తు మందు లు పండించేవారు, సాగు, వ్యాపారం చేసేవారు, కలిగి ఉన్నవారు చట్టపరంగా శిక్షార్హులు అవుతారని అన్నారు.

డ్రగ్స్ బారిన పడి యువత బంగారు భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని, ఇప్పటికైనా యువత మేలుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజ సేవకులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు.

# స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి దీక్షను ప్రారంభించిన కందారపు మురళి జిల్లా ప్రధాన కార్యదర్శి.**



తిరుపతి జూన్ 26 మనం న్యూస్ : స్విమ్స్ యాజమాన్యం కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడి సమస్యలు పరిష్కరించాలని గత రెండున్నర ఏళ్లుగా అధికారులకు విన్నవించిన పరిష్కారం కానీ నేపథ్యంలో నేడు సిమ్స్ క్యాజువాలిటీ ఎదురుగా కార్మికులు టెంటు వేసి నిరసన దీక్షలను ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా నిరసన దీక్షలో కూర్చున్న ఆ యూనియన్ నాయకులు జి రవి, బి సూరి, బి వెంకటేష్, సుబ్రహ్మణ్యం,పి వెంకటేష్, కోటయ్య, బాలకృష్ణ నాయకులకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి క%శీ%దారపు మురళి పూలమాలవేసి తీసిన ప్రారంభించారు. ఈ సందర్భంగా కందారపు మురళి, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం మాధవ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. స్విమ్స్ యాజమాన్యం తమ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికీ నిరసనగా నేటి నుండి రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని 28వ తేదీ డీసీఎల్ కార్యాలయంలో జరిగే చర్చలు సఫలం కాకపోతే 30వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. స్విమ్స్ లో కొందరిని కాంట్రాక్ట్ కార్మికులుగా మరి కొందరిని కార్పొరేషన్ ఉద్యోగులుగా పరిగణిస్తూ వివక్షత చూపుతున్నారని అన్నారు. అందరినీ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించాలని, మూడో తరగతి ఉద్యోగులందరికీ వేతనాలు పెంచి, వార్డుబాయ్ లకి మాత్రమే వేతనాలు పెంచలేదని దీనికి కారణం. వారి హోదాలో శానిటేషన్ అనే పేరును పేర్కొనడమే కారణమని చెబుతున్నారని అన్నారు. ఇది ఎంతవరకు సమంజసమని తాము ప్రశ్నిస్తే వారం రోజుల్లో సరిదిద్ది వేతనాలు పెంచుతామని ఏడాదికాలంగా చెబుతూనే ఉన్నారని స్విమ్స్ యాజమాన్యం సిఐటియు నేతలతో గత ఏడాది జరిగిన చర్చల్లో రాతపూర్వకంగా రాసి అమలు చేస్తామన్న హామీలు కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. స్విమ్స్ లో కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం ఆణావాయితీగా మారిపోయిందని సెక్యూరిటీ లో పనిచేస్తున్న కొంతమందిని కార్పొరేషన్లు కొంతమందిని రిలీవర్సగా కొంత మందిని పెట్టడం, అదే వివక్షత వార్డుబాయ్ లను కూడా కొంతమందిని రిలీవర్ గాపెట్టడం ఈ విధానం సరైంది కాదని ఒకచోట పనిచేస్తున్న కార్మికులందరినీ శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ లోనే ఉంచాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీస్ ఇచ్చిన 14 రోజుల తర్వాత ఏ క్షణంలోనైనా కార్మికుల సమ్మె చేసే హక్కు ఉన్న స్విమ్స్ ఆసుపత్రికి రోజు వందలాదిమంది పేషెంట్లు వస్తున్నరీత్యా మానవత్వంతో కార్మికులు చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకుందాం అని సమ్మె వారం రోజులు వాయిదా వేయడం జరిగింది. అయినా యాజమాన్యం తన మొండి వైఖరి ప్రదర్శించడంతో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికులు పెట్టిన తొమ్మిది డిమాండ్లను బేషరతుగా అంగీకరించి అమలు చేయాలని లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి యాజమాన్యం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ కార్మికులు పాల్గొన్నారు.


# అవినీతి అక్రమాలకు కేరాఫ్ మద్యం గోడౌన్

**పది బాటిల్స్ డ్యామేజ్ కు బదులుగా ముప్పైగా లెక్కలు**

**రిటైర్డ్ అయిన వ్యక్తినే ఏ ఓ గా కొనసాగింపు**

**ఏ ఓ ద్వారా అక్రమాలకు పాల్పడుతున్న వైనం**

**యస్.ఓ నరేంద్ర, ఏ. యస్. ఓ శ్రీనివాస్ లు తారుమారు లెక్కలు**





మదనపల్లి జూన్ 26,మనం న్యూస్: అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మద్యం గోడౌన్ నిలుస్తుంది. మండలంలోని పుంగనూరు రోడ్డు వలసపల్లె సమీపంలో ఉన్న మద్యం గోడౌన్ నందు అధికారులు చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. అక్కడ జరిగే అక్రమాలు తెలిస్తే ఎవరైనా అవాక్కు అవ్వాల్సిందే.. అక్కడ జరిగే విషయాలను బయటకు రానివ్వకుండా వ్యవహరించడం వారి నైజం.. పలువురు బయట రాష్ట్రాల నుండి తెచ్చుకుంటున్న మద్యం బాటిళ్ల ను అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తారు...పై అధికారుల ఆదేశాల మేరకు కొన్ని రోజుల తరవాత ఆ మద్యాన్ని లెక్కపెట్టి తొక్కించడం, లేకపోతే కాల్చడం చేస్తారు..ఈ గోడౌన్ నుండి బి.కొత్తకోట, పిటిఎం, ములకలచెరువు, కురుబలకోట, పెద్దమండ్యం, తంబాలపల్లి, వాయల్పాడు పీలేరు,సదుం, కలికిరి, చౌడేపల్లి పుంగనూరు, తదితర మండలాల్లో ఉన్న 74 మద్యం షాపులకు సంబంధించిన స్టాక్ ను ఇక్కడ ఉంచుతారు. ఆయా షాపుల యజమానులు కోరిన మద్యాన్ని సరఫరా చేస్తారు.. కొన్ని ప్రముఖ కంపెనీలకు చెందిన మద్యం బాగా సేల్స్ అవుతాయి.. మరికొన్ని సేల్స్ కాకపోవడంతో మిగిలిపోతాయి. దీంతో అవి ఎక్స్పైర్ అవుతాయి. ఆ మిగిలిన మద్యాన్ని ఆ కంపెనీకి చెందిన వ్యక్తుల సమక్షంలో నేలపాలు చేస్తారు.. ఈ విధంగా డిఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్టోర్ ఆఫీసర్ నరేంద్ర,652 పోస్టర్ కంపెనీ కి చెందిన బాక్సులలో ఉన్న మద్యాన్ని నేలపాలు చెయ్యడం జరిగింది.. ఈ తతంగం అంత కరెక్ట్ గా చేశారు. మరి బయట రాష్ట్రాల నుండి తరలిస్తున్న మద్యం బాటిళ్ల ను డీసీ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న అధికారులు 4410 బ్రేకేజ్ అయిన బీరు నెక్స్ , అధికారులు కంపెనీకి చెందిన వ్యక్తుల సమక్షంలో కాలుస్తామంటారు..కానీ అధికారులు, కంపెనీ వ్యక్తులు ఉండరు..వందో లేక రెండు వందల బాటిల్స్ ను కుప్ప గా పెట్టి కాల్చేస్తారు.. లెక్కల్లో మాత్రం 4410 ఉన్నట్లు చూపిస్తారు..డి. యమ్. శ్రీనివాస్, యస్. ఓ నరేంద్ర ల కనుసన్నల్లో ఈ వ్యవహారం నడుస్తుంది. పలు కంపెనీ సంస్థ నుండి మద్యం బాక్సులు లోడ్ చేసుకుని మదనపల్లి గోడౌన్ వస్తుంది. ఇక్కడ అన్లోడ్ చేసే సమయంలో పది బాటిల్స్ డ్యామేజ్ అయితే 30 బాటిల్స్ గా ఏ. ఓ పద్మనాభం ద్వారా లెక్కలు రాయిస్తారు. డామేజ్ కాకపోయినా ఈ నెలలో 569 బాటిల్స్ డ్యామేజ్ అయినట్లు దొంగ లెక్కలు చూపించడం జరిగింది.. డ్యామేజీ అయిన బాటిల్లను బహిరంగంగా కౌంట్ చేయకుండా కేవలం కొన్ని మాత్రమే కాల్చినట్లు చూపించడం కోసమెరుపు. ఏఓగా రిటైర్డ్ అయినా కూడా ఆయన నే కొనసాగిస్తున్నారు.. లెక్కలు తారుమారు చేయడంలో దిట్టగా పేరుపొందాడు.. ఈ విషయంపై డిఎం శ్రీనివాస్ ను వివరణ కోరగా ఏవో కు మేమే జీతం ఇస్తున్నామని తెలిపారు.. ఎటువంటి అక్రమాలు జ ం గ ్ లో ద ్ ని బదులిచ్చారు.

గోడౌన్ నందు భారీ స్థాయిలో అవినీతి మద్యం గోడౌన్ నందు భారీ స్థాయిలో అవినీతి, అ ( క ్ వ ా ల ు జరుగుతుందనడానికి పలు ఉదాహరణలు ఉన్నాయి.. మద్యాన్ని నేలపాలు చేసేటప్పుడు, బీర్ బాటిళ్ల బాక్సులను కాల్చే సమయంలో పాత్రికేయులు కౌంట్ చేసి, ఫొటోస్ వీడియోస్ తీస్తుండగా అధికారులు, సెక్యూరిటీ అడ్డుకోవడం విశేషం.. పాత్రికేయుల సమక్షంలో కౌంట్ చేయమని అడగ్గా అధికారులు రావాల్సి ఉందని సమాధానం దాటవేశారు.. కానీ అధికారులు మాత్రం వచ్చి ఉండరు.. ఎవరూ లేని సమయంలో కొన్ని బాటిల్స్ కాల్చేసి వారు అనుకున్న విధంగా లెక్కలు ఎంట్రీ చేసేసుంటారు.. మరి అవినీతి, అక్రమాలు జరగకపోతే అధికారులకు ఉలిక్కిపాటు ఎందుకు అర్థం కావడం లేదు.. తప్పుడు లెక్కలు రాయిస్తున్న ఎస్ఓ నరేంద్ర పై డిఎం శ్రీనివాస్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు.. ఈ తతంగానికి డి ఎం శ్రీనివాస్ సహకరిస్తున్నారా? అందుకనే చర్యలు తీసుకోవడం లేదా? ఇలా పలు అనుమానాలకు దారితీస్తుంది.. పాత్రికేయుల సమక్షంలో కాల్చడం నేలపాలు చేయడం చేయొచ్చు కదా?? మరి అలా ఎందుకు చేయడం లేదు అని పలువురు అభిప్రాయపడుతున్నారు.. అక్కడ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయన్న ఊహగాహనాలకు బలం చేకూరుతుంది..ఈ వ్యవహారం పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.



# హార్సిలీ హిల్స్ రాందేవ్ కు కట్టబెడితే పోరాటం తప్పదు

**సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు హెచ్చరిక**

మదనపల్లె, జూన్ 26,మనం న్యూస్: ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ ను బాబా రాందేవ్ కు కట్టబెడితే చూస్తూ ఊరుకునేది లేదని, పోరాటం తప్పదని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబా రాందేవ్ మదనపల్లికి వచ్చిన సందర్భంలో మదనపల్లి సబ్ కలెక్టర్ తో పాటు అధికారగణమంతా స్వాగతం పలికిన తీరు ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. ఏ అధికారిక హోదా లేని వ్యక్తికి అధికారులు స్వాగతం పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు. బాబా రాందేవ్ కు రాష్ట్ర ప్రభుత్వం దాసోహం అయిన కారణంగానే అధికార గణమంతా స్వాగత ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. గతంలో హార్సిలిహిల్స్ ని వైసిపి ప్రభుత్వం ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకించిన కూటమి ప్రభుత్వ పెద్దలు పతంజలి కార్పొరేట్ సంస్థకు అప్పగించడానికి అర్రులుసాచడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికే హార్స్ లీ హిల్స్ లో ఉన్న చిన్న చిన్న వ్యాపారస్తులు పతంజలి సంస్థ ప్రవేశంతో నిరాశ్రయుల ఒక కాక తప్పదని అన్నారు. కార్పొరేట్ సంస్థ కోసం వందలాదిమంది చిన్నచిన్న వ్యాపారస్తులు, కార్మికులను రోడ్డున పడడాన్ని సిపిఎం సహించదని అందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

# పేదల ఆరోగ్య సంరక్షణకే సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు: ఎమ్మెల్యే పులివర్తి నాని

**సీఎంఆర్ఎఫ్ ద్వారా 39 లక్షల 02 వేల 291రూపాయల చెక్కులు పంపిణీ**

**కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు**



తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 39,02,292 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. గురువారంతిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురంమండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధి ద్వారా సుమారు 39 లక్షల 02వేల 291 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్%ౌ

# కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధిపై ప్రజా సూచనల సమావేశం విజయవంతం




కుప్పం, 26 జూన్ మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించిసెంట్రల్ పార్క్ అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించే ఉద్దేశంతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4:00 గంటల నుండి 6:00 గంటల వరకు కుప్పం పార్క్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం , మునిసిపాలిటీ చైర్మన్ సెల్వరాజ్, డా. సురేష్ బాబు , గౌనివారి శ్రీనివాసులు , రాజ్ కుమార్ , , కడ సలహాదారు కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం మాట్లాడుతూముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రజల అభిప్రాయాలను నేరుగా పాలనలోకి తీసుకురావడం పట్ల ఎల్లప్పుడూ నిబద్ధత చూపుతారు. అదే స్ఫూర్తితో కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధికి ముందుగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ఎంతో అవసరం. ప్రతి ఒక్కరి సూచనను గౌరవంగా పరిగణించి, పార్క్‌ను ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటాము.”ఈ సమావేశంలో వచ్చిన ప్రజా సూచనలను కడ మరియు కుప్పం మునిసిపాలిటీ అధికారుల సమీక్ష అనంతరం, తగిన ప్రణాళికతో అభివృద్ధి చర్యలుచేపట్టనున్నాయి.

# ఎస్.డబ్ల్యూ.ఆర్ మహిళా డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం.




కలికిరి జూన్ 26 మనం న్యూస్ :స్థానిక ఎస్.డబ్ల్యూ.ఆర్. ప్రభుత్వ బాలికల కళాశాలలో “అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని కళాశాల ప్రధానాచార్యులు డా. ఎల్. అంజలీ దేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యువత మాదక ద్రవ్యాలకు బానిసలై, తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబాలపై, సమాజంపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుందని తెలిపారు . మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువతకు సరైన మార్గ నిర్దేశం చెయ్యాలని కోరారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రభుత్వం, పౌరులు కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. “డ్రగ్స్‌కు నో చెప్పండి %-% జీవితం కోసం అవును చెప్పండి” అనే నినాదంతో టేకలకోన వరకు మాదక ద్రవ్యాల కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. గులాబ్ జాన్, స్వర్ణలత,లిఖిత, మాధవి, హాజీరా, శైలజ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు జన్మదిన వేడుకలు..



ఎస్ఆర్ పురం జూన్ 26 మనం న్యూస్... మండలంలోని జనసేన పార్టీ ఎస్ఆర్ పురం మండల ఉపాధ్యక్షుడు చందు జన్మదిన వేడుకలు గురువారం సాయంత్రం ఎస్ఆర్ పురం మండలం పుల్లూర్ క్రాస్ లో ఘనంగా నిర్వహించారు.. చందు జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు టిడిపి యూత్ అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి చందు జన్మదిన సందర్భంగా భారీ కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు.. టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు మాట్లాడుతూ చందు కివన్నో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని స్వామి,వారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు.చందు మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని,మిత్రులందరికీ చందు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు బుల్లెట్ శీను చార్లెస్,జాఫర్,భాష,భూపతి ఆచారి , సురేష్,గల్ల,వంశీ, మునిరత్నం రెడ్డి, దినేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.